ఆంధ్రుల పత్రిక - అంతర్జాతీయ పత్రిక


# రచన

ఇంటింటిపత్రిక

జూన్ 2005

100 పేజీలు

రు. 20/- :: US $ 6



అనువాద కథ :: ఇద్దరు మెజీషియన్లు : సత్యజిత్‌రాయ్

కథాపీఠం కథ :: అనైతికం : ఎమ్. లక్ష్మణరావు

ప్రత్యేక రచన :: కూచిపూడి కలాపములు - సత్యభామ జడ : భాగవతుల లక్ష్మీనరసింహం



## సలహాదార్లు

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా


## మార్కెటింగ్

శాండిల్య మార్కెటింగ్
5-4-670, నాంపల్లి స్టేషన్ రోడ్,
హైదరాబాద్-500001
ఫోన్:24614641, 24602491


**సంపాదకుడు**

వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి

**అసోసియేట్ ఎడిటర్**

'హంసలేఖ'


***The Only Magazine Administered by Writers***




'రచన' పనిచేసుకోవడానికి వీలుగా ఏర్పాటు చేసుకున్న కార్యాలయం (Work Place)కి రావడానికి ఇటీవల కొందరు కొన్ని సందర్భాలలో ఇబ్బంది పడ్డారు.
ఆ కారణంగా ఈ మాప్ ఇస్తున్నాము.

'రచన' చిరునామాలోనూ, ఫోన్ నెంబర్లలోనూ
**(Off : 2707 1500; Res : 2707 7599)**
ఎలాంటి మార్పూ లేదు.

29.5.2005



**ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

సంపుటి : 5
సంచిక : 3
జూన్ : 2005

# రచన
ఇంటింటి పత్రిక

పేజీలు : 100
వెల : రూ. 20/-

ముఖచిత్రం : **పలుకవే చిలుకా!** చిత్రకారుడు : **బాలి**

చిరునామా:1-9-286/3, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500044. ఫోన్:(అ):27071500 (ఇ): 27077599
*email : rachanapatrika@hotmail.com, talpasai@rachana.net* *www.rachana.net*

సంపాదకీయం..... 5

## కథలు

సమావేశం - కొమరవోలు సరోజ ... 29
కథాపీఠం :: అనైతికం - ఎమ్. లక్ష్మణరావు ... 73
కళాకళ్యాణి - డా॥ తుర్లపాటి రాజేశ్వరి ... 85
కథాప్రహేళిక :: ఆడపిల్ల - పెరుమాండ్ల శ్రీదేవి ... 88
అర్థాలే వేరులే - దామరాజు సచ్చిదానందమూర్తి ... 92

## సీరియల్ రచనలు

వై.రాంబాబు & శాయి కథలు : నేపథ్యం ... 12
ముత్యాల పందిరి - డా॥ పోరంకి దక్షిణామూర్తి... 22
హౌస్ సర్జన్ - కొమ్మూరి వేణుగోపాలరావు... 35
అమెరికాలక్షేపం - వంగూరి చిట్టెన్‌రాజు... 96

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు, అమెరికా కీలుబొమ్మ పదాలు -డా॥ వేద

## ప్రత్యేక రచన


కూచిపూడి కలాపములు - సత్యభామ జడ
- భాగవతుల లక్ష్మీనరసింహం ... 18


## శీర్షికలు

ఉత్తర రచన ... 6
పజిలింగ్ పజిల్ - 149 ఫలితాలు ... 7
మూడు ప్రశ్నలు - ఒకే సమాధానం ... 7
పజిలింగ్ పజిల్ ... 8
నిర్వహణ: సత్యం మందపాటి
అమృతవర్షిణి - కె.వి. రమణ ... 11
సాహితీవైద్యం - వసుంధర ... 63
రచనా సమీక్ష ... 94

## విశేష రచన

చిట్కాలు - చిట్కాలు (వ్యంగ్య రచన) ... 68
- కాలనాథభట్ట వీరభద్రశాస్త్రి







మా 'సరస్వతీ పూజాపీఠం' బాల బాలికలకు బహుమతిగా 'బాలల విహంగ వీక్షణ సంపుటి' పంపించిన శ్రీ చెళ్ళపిళ్ళ మూర్తి (బొబ్బిలి)గారికి కృతజ్ఞతలు.

***- యండమూరి వీరేంద్రనాథ్***
*(హైదరాబాద్)*

మే 'రచన' మా ఊరికి పదవ తేదీ వచ్చింది. పజిలింగ్ పజిల్ విస్తారంగా, వేయండి "పెన్సిల్"తో కొట్టిన నిలువ లేకుంది. పోటీ కూపన్లు తీసివేయండి. కాంప్లికేషన్ లేకుండా 'రచన' సాధారణంగా ఉంచండి. పదవ తేదీ వచ్చినందున కొరియర్‌లో పంపుచున్నాను. "ముత్యాల పందిరి" సుగమనముతోనే ముగిసింది. ఎంత కొమ్మూరి వేణుగోపాల రావుగారు అయితే, సగం 'రచన' వారి ప్రచురణ లేనా? ఏం సార్ శాయి గారు అంత ప్రేమ "వేణు" అంటే. ఆ "కథ"కు అక్షరలిపి అలాగున్నదేమిటండి? మే నెల సంచిక ముఖచిత్రం ముద్దుగా ఉంది. చిన్న 'రచన'లకు తావు యివ్వండి పుస్తకంలో. అక్కడక్కడ రంగులు నింపండి లేదా మంచి కాగితము వెయ్యండి.

**- వాస్తు రామచంద్ర** *(నెల్లూరు)*

❃






వై.రాజబాబు & శాయి కథలు

# బే ఆఫ్ బెంగాల్

ఎర్రటి ఎండ భూమ్మీద పరుచుకుంది. ఇంకా గాలి వేడెక్కలేదు. హాయిగా వుంది. సోమశేఖరం బద్ధకంగా ఆవలించి, దుప్పటీ పక్కకి నెట్టి, లేచి కూచున్నాడు. గడియారం కాలం వెన్ను మీద టంగ్ టంగ్ మంటూ ఏడు కొడుతోంది.

నారయ్య, "బాబూ!" అని పిలిచాడు.

సోమశేఖరం గడప వెలవలికి చూశాడు.

"ఏం నారయ్యా! పొద్దుటే వొచ్చావ్" అని అడిగాడు.

ఎర్రపంచె కట్టిన బలక్క పలచటి నారయ్య హిట్లర్ మీసాల వెనక చిరునవ్వు దోబూచులాడింది.

"చిత్తం! శశిరేఖమ్మగారు కబురంపించారండి."

శశిరేఖ! సోమశేఖరం గుండె గుబగుబలాడింది. ఎన్నడూ లేనిది ఇంత పొద్దుటే శశిరేఖ కబురంపిందంటే అదేదో కలలో మాదిరిగా ఉందతనికే!

"ఏం చెప్పి పంపింది నారయ్యా?"

"అయ్య! తమర్ని ఓపాలి అరిజెంటుగా రమ్మన్నారండి! తప్పక దయసెయ్యమన్నారండి బాబూ!"

సోమశేఖరం ఆశ్చర్యం హద్దుల్ని తాకింది. శశిరేఖ తన కోసం ఈ మాదిరిగా కబురు పంపగలదని తానెన్నడూ తలచినవాడు కాదు.

"సరే! స్నానం చేసి వొస్తానని చెప్పు" అని మాత్రం అని అతను మళ్ళీ ఆలోచనల్లోకి జారిపోయాడు.

శశిరేఖ కోసం అతను కొన్నాళ్ళపాటు అక్షరాలా తపస్సు చేశాడు. పూలచెండు లాంటి శశిరేఖ పూజ చేసినా దొరికే దేవత కాదు. మెరపు తీగ వంటి శశిరేఖ ఒకనాడు తన కందినట్టే అంది చేజారిపోవడం ఆనాడు అతన్ని గాయపరిచింది. అప్పటినించి యిప్పటి వరకూ శశిరేఖ పేరెత్తితే చాలు అతని గుండెల్లో గుబులు బయలుదేరుతుంది.

చంద్రావతి టూత్ బ్రష్ చేతికందించింది. సోమశేఖరం ఆమె ముఖం వంక చూశాడు.

పాపం! తప్పు ఆమెది కాదు. అందం అందరి సొత్తూ కాదు. వినయం తన సొత్తయిన చంద్రావతి సోమశేఖరం మేనమామ కూతురు – పెద్దల అభీష్టం మేరకు సోమశేఖరానికి శ్రీమతి అయింది.

*–(నా కే సమయానికి ఏం కావాలో నీకు బాగా తెలుసు చంద్రా! పైనున్నవాడు నీ కన్యాయం చేశాడు గాని నీ లాంటి భార్యలు లోకంలో అరుదుగా ఉంటారు. అయినా చంద్రా! నేనేం చేయను? నా కందం కావాలి. అందగత్తెతో గడపాలి. శశిరేఖ నాకు దొరుకుతుందనుకున్నాను. నీతో ఎలాగూ పెళ్ళయిపోయింది. అందం కోసం అర్రులు చాచే నాకు శశిరేఖైనా దొరికితే కొంచెం సంతృప్తి పడేవాణ్ణి. నాకా అదృష్టం లేకుండా పోయింది) –*

"ఏమిటలా చూస్తున్నారు? లేచి ముఖం కడుక్కోండి" అని హెచ్చరించింది చంద్రావతి.

"యస్ మేడమ్" అన్నాడు సోమశేఖరం.

"అయ్యగారు పొద్దుటే హుషారుగా ఉన్నారు."

సోమశేఖరం చిరునవ్వు నవ్వాడు. ముఖం కడుక్కుని, స్నానానికుపక్రమించాడు.

*–(శశిరేఖ ఏం మనిషో యింతవరకూ నా కర్థం కాలేదు. ఆమె కోసం ఎన్ని రకాలుగా ప్రయత్నించాలో అన్ని విధాలుగానూ ప్రయత్నించాను. అయినా, ఇవాళ ఇలా కబురంపించడానికి కారణమేమిటో అంతుపట్టడం లేదు. ఒకవేళ మనసు తిరిగిందా! కల్ల – నేన్నమ్మను. ఆ పిల్ల మనసు మారుతుందనుకోవడం శుద్ధ బుద్ధి తక్కువ. పిల్ల అందమైందే గాని సుఖం అంటే ఏవిటో తెలీని మొద్దు. కాకపోతే, ఆ రోజున ఇంట్లో ఎవరూ లేనప్పుడు, నేనంటే అంవరకూ అభిమానం చూపించి, మెల్లగా దగ్గరకు తీసుకుంటే చెంప ఛెళ్ళుమనిపిస్తుందా! నానా మాటలు అంటుందా! ఊళ్ళో జనమంతా నాకూ శశిరేఖకూ సంబంధం అంటగట్టితే కొండంత గర్వపడి పోయానే! నిజంగా శశిరేఖ ఆ రోజు "ఊ" అనుంటే నా జన్మ ధన్యమై పోను! పిచ్చిమొగుడు తనకి సుఖాన్నివ్వగలడా? కాని అదేం ధైర్యమొ మనిషికి! అది జరిగిన తరువాత మళ్ళీ శశిరేఖ మొహం చూళ్ళేదు. ఇవాళ ఇలా కబురంపిస్తే ఏమనుకోవాలి! అంతా అయోమయంగా ఉంది! ఒకవేళ ఇన్నాళ్ళకి శశిరేఖ మనసు మారిందా అనుకోడానికి నమ్మకం చాలడం లేదు. ఏమో! చూద్దాం.)*

నారయ్య మధ్యలో ఆగి గంగరాజుగారి కొట్టు దగ్గర పుగాక్కొనుక్కున్నాడు. చుట్ట వెలిగించుకుని పొలం గట్టుకు వెళ్ళబోయి, మళ్ళీ ఏమనుకున్నాడో కామందుల యింటి వేపు బయలుదేరాడు.

దొడ్లో మల్లంటు దగ్గరగా ఏవో విత్తనాలేస్తూ కనిపించింది మల్లమ్మ.

"ఏం నారయ్యా పొలం వెళ్ళలేదూ?" అనడిగింది.

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# ఇద్దరు మెజీషియన్లు




"అయిదు, ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది, పది, పదకొండు" – సురపతి ట్రంకులు లెక్కపెట్టి అసిస్టెంట్ అనిల్ వేపు తిరిగి, "సరే, అన్నీ బ్రేక్ వేన్‌లో పంపించెయ్యి. ఇంక అరవై అయిదు నిముషాలే టైముంది," అన్నాడు.

"మీ రిజర్వేషను కూడా అయిపోయింది సార్. రెండు బెర్తులూ మీ పేర వున్నాయి. మీకేం ఇబ్బంది వుండదు" అన్నాడు అనిల్.

తరువాత కొద్దిగా నవ్వి, "గార్డు మీ భక్తుల్లో ఒకడు. మీ 'షో' న్యూ ఎంపైర్‌లో చూసేడు ఇలా, ఇటు రండి సార్" అన్నాడు గార్డుతో.

గార్డు బిరేన్ బక్షా నోటి నిండా నవ్వి ముందుకు వచ్చి కుడి చెయ్యి సురపతి వేపు జాపేడు.

"రండి, సార్ ఏ చేతి కౌశల్యాన్ని చూసి ఆనందించేనే ఆ చేతిని 'షేక్' చేసి కృతార్థుణ్ణి అవుతాను" అన్నాడు గార్డు.

సురపతి మండల్ పదకొండు ట్రంకుల్లో దేనివేపు చూసినా అతని గురించి తెలుస్తుంది. Mondols Miracles అని స్పష్టంగా పెద్ద పెద్ద అక్షరాలతో ప్రతి పెట్టి పక్క పైన రాసి వుంది. ఇంతకంటె అతని పరిచయం అక్కరలేదు. ఎందుకంటే, సరిగ్గా రెండు నెలల కిందటే కలకత్తా న్యూ ఎంపైర్ థియేటర్లో మండల జాదు విద్యా ప్రదర్శనాన్ని చూసి ప్రజలు మళ్ళీ మళ్ళీ చప్పట్లు కొట్టి వహ్వాలు చెప్పేరు. దిన, వార పత్రికల్లో కూడా ప్రశంసించేరు. ఒక వారం అనుకున్న ప్రోగాం రష్ తగ్గకపోవడంతో నాలుగు వారాలు నడిచింది. అయినా ప్రజలకి తృప్తి కలిగినట్టు లేదు. థియేటర్ యజమాని మండల్ క్రిస్టమస్ సెలవుల్లో తన 'షో' చూపించేటట్టు మాట తీసుకున్నాడు.

"ఏదైనా ఇబ్బంది వుంటే చెప్పండి సార్" అని గార్డు సురపతిని అతని కంపార్టుమెంటులోకి ఎక్కించేడు.

సురపతి ఇటూ, అటూ చూసి తృప్తిగా నిట్టూర్చేడు. పెట్టె బాగుంది.

"సరే, వస్తాను, సార్"

"చాలా ధన్యవాదాలు."

గార్డు వెళ్ళిపోయిన తరువాత బెర్తు మూల కిటికీ దగ్గర జార్లబడి కూచుని జేబులోంచి సిగరెట్టు ప్యాకెట్టు తీసేడు. ఇప్పుడే తన విజయ యాత్ర మొదలయినట్టుంది. ఉత్తర ప్రదేశ్, ఢిల్లీ, ఆగ్రా, అలహాబాదు, కాశీ, లక్నో. ఈ టూరులో ఈ కొద్ది వూళ్ళే. ఆ తరువాత ఇంకా ఎన్ని రాష్ట్రాలు, ఎన్ని నగరాలు పెడతాడో. ఒక భారతదేశమేనా? దీని బయట కూడా ప్రపంచం వుంది – విస్తీర్ణమైన మహా ప్రపంచం. తను బెంగాలీ నని తనకి ఏంబిషన్ లేదా? సురపతి రుజువు చేస్తాడు. ఒకప్పుడు ఏ అమెరికన్ మెజీషియన్ వాడిని గురించి చదివి తన ఒళ్ళు జలదరించేదో, ఆ అమెరికా దేశాల పరకూ తన ఖ్యాతి విస్తరిస్తుంది. బెంగాలీ కుర్రాడు ఎంతవరకు పరిగెత్తగలడో తను ప్రపంచానికి చూపిస్తాడు. కొన్నేళ్ళు పోనీ, ఇప్పుడే గదా మొదలు.

అనిల్ వగరుస్తూ వచ్చి, "అంతా బాగుందా సార్?" అన్నాడు.

"తాళాలన్నీ ఒకసారి చెక్ చేసేవా?"

"చేసేను సార్."

"గుడ్"

"నేను రెండు బోగీల తరువాతే వున్నాను."

"లైన్ క్లియరిచ్చేడా?"

"ఇదిగో, ఇప్పుడే అయింది, నేను వస్తాను. బర్ద్వాన్‌లో టీ తాగుతారా?"

"తెస్తే బాగానే వుంటుంది."

"అయితే తెస్తాను."

అనిల్ వెళ్ళిపోయేడు. సురపతి సిగరెట్టు వెలిగించి కిటికీలోంచి బయటికి చూసేడు. ప్లాట్‌ఫారం మీద ప్రయాణీకులు, కూలివాళ్ళు, టీ, కాఫీ, టిఫిన్లు అమ్మేవాళ్ళు ప్రవాహంలా అటూ, ఇటూ తిరుగుతున్నారు. సురపతి అలా చూస్తూ అన్యమనస్కుడయిపోయేడు. అతని దృష్టి మసక మసగ్గా అయిపోయింది. స్టేషనులో కోలాహలం దూరం అయిపోయినట్టనిపించింది. అతని మనస్సు ఎంతో దూరం ఎంతో వెనక్కి వెళ్ళిపోయింది.

అపుడు ఏడు లేక ఎనిమిది. దినాజ్‌పూర్ జిల్లాలో ఒక చిన్న గ్రామం – పాంచ్ ప్రకూర్.

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

బెంగాలీ: సత్యజిత్ రాయ్

తెలుగు: ఆర్.వి.లక్ష్మీదేవి

# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | **అమెరికా బేతాళుడి కథలు** *(రెండవ ముద్రణ)* | సత్యం మందపాటి | . . . | రు. 30-00 | రు. 25-00 |
| 2. | రసికరాజ తగువారము కామా? | వసుంధర | . . . | రు. 72-00 | రు. 60-00 |
| 3. | **తెలుగువాడు పైకొస్తున్నాడు-తొక్కేయండి!** | సత్యం మందపాటి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 4. | **చెట్టు క్రింద చినుకులు** | సత్యం మందపాటి | . . . | రు. 54-00 | రు. 45-00 |
| 5. | గవర్నమెంటాలిటీ కథలు | సత్యం మందపాటి | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 6. | **మేడ్ ఇన్ అమెరికా** | సత్యం మందపాటి | . . . | రు. 54-00 | రు. 45-00 |
| 7. | **కథామహల్ - 2000** | 25 మంది రచయితలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 8. | నేనూ-చీకటి (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 9. | **కాశీభట్ల వేణుగోపాల్ కథలు** | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 10. | **కథామహల్ - 2001** | 20 మంది రచయితలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 11. | **బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు** | కవన శర్మ | . . . | రు. 75-00 | రు. 60-00 |
| 12. | **కథామహల్ - 2002** | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 13. | 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 14. | **డా॥ చిత్తర్వు మధు కథలు** | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 15. | **దిగంతం** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 16. | **మంచుపూవు** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 17. | **ఎన్నారై కథలు** | సత్యం మందపాటి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 18. | **చీకటిలో చందమామ** *(నవల)* | సత్యం మందపాటి | . . . | రు. 45-00 | రు. 35-00 |
| 19. | **జనారణ్యం** *(జనాభా సమస్య మీద సాధికార కథా వ్యాసావళి)* | ఎలక్ట్రాన్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 20. | **చిరునవ్వు వెల ఎంత?** *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 21. | **గణిత విశారద** *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 22. | **హంసగీతం** *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 23. | **శ్రీ తిరుపతి వేంకటేశ్వర వచనములు - శ్రీకృష్ణహేల** | పాలెపు బుచ్చిరాజు | . . . | రు. 45-00 | రు. 35-00 |
| 24. | **ఈతరం స్త్రీ** *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 25. | **కథావాహిని - 2003** | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 26. | **ఆత్మధృతి** | ఆదూరి వెంకట సీతారామమూర్తి | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 27. | **వెలుగు వాకిట్లోకి....** | శ్రీరాజ్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 28. | **తపన** *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 29. | **మధుమేహంపై విజయపథం** | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 30. | **బంగారు రోజులు** *(నవల)* | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 31. | **నివేదన** *(కావ్యం) (రెండవ ముద్రణ)* | రవీంద్రనాథ్ ఠాగూర్ | . . . | రు. 30-00 | రు. 25-00 |
| 32. | **ఇరాక్ డైరీ** | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 33. | **శ్రీరాముని దయచేతను..** *(నవల)* | వసుంధర | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 34. | **కథావాహిని - 2004** | 34 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 35. | **పసిడి మనసులు** | జి. జానకీశాస్త్రి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 36. | **అమెరికా తెలుగు కథానిక** | 29 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 37. | **వెన్నెల కురిసిన రాత్రి** | అక్కినపల్లి సుబ్బారావు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 38. | **కథ కంచికి....** | ఎం.ఎస్. ప్రకాశరావు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 39. | **కలకాలం నిలిచేది** | తటవర్తి రామచంద్రరావు | . . . | రు. 150-00 | రు. 130-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిష్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P. పద్ధతి లేదు.** DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్ ట్రస్ట్

1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044